www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 16 మార్చి 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



అక్రమ బదిలీలను రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యాశాఖలో అధికారులు నిర్వహిస్తున్న అక్రమ బదిలీలకు వ్యతిరేకంగా యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం దొడ్డిదారి బదిలీలను చేయడంలో లక్షల రూపాయలు చేతులు మారాయని, ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 1200 ఉపాధ్యాయులకు అక్రమ బదిలీలు జరిగాయన్నారు. ఈ బదిలీలను ప్రభుత్వం వెనక్కి తీసుకొని రద్దు చేయాలని నిరసన సందర్భంగా యుటిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. నవకోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు వివి శేషులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ వలవతి శర్మ, జిల్లా కోశాధికారి ఏ. మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శులు కె. నాగిరెడ్డి, జి.దయాకర్, ఎస్.కె ఖాజావలి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

సర్వేపల్లికి సోమిరెడ్డి శృతి..?

..చంద్రబాబు నిర్ణయం
..నేడో, రేపో అధికారిక ప్రకటన
..చివరి ప్రయత్నాల్లో చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సర్వేపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి పేరు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గంలో తనకు సానుభూతి ఉందని, విజయం సాధిస్తానని చంద్రమోహన్‌రెడ్డి ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని కలిసి మాట్లాడారు. యువతకు అవకాశాలు కల్పిస్తామని, మీ కుటుంబం నుంచి అవకాశం ఇస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబునాయుడు సోమిరెడ్డి శృతి పేరు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. నేడో, రేపో అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. చంద్రమోహన్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో అనేక అంశాలపై అవగాహన ఉన్న నేతలుగా గుర్తింపు ఉంది. పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర కేంద్రంలో ఉండి పార్టీ బాధ్యతలు చూసుకునేలా నిర్ణయం చేసినట్లు సమాచారం. తనకు అవకాశం ఇస్తే గెలుస్తానని చంద్రబాబు నాయుడుని కలిసి మరోసారి చెప్పాలని చూస్తున్నారు. సర్వేపల్లికి అనేక పేర్లను ఇప్పటికే పరిశీలించారు. ఆనం రామనారాయణరెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ పేర్లపై సర్వే నిర్వహించినా సోమిరెడ్డి కుటుంబానికే అవకాశం ఇవ్వాలని చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సోమిరెడ్డి కుమారుడు రాజగోపాలరెడ్డి సతీమణి శృతి, అనంతపురంకు చెందిన ఆమెకు ఇద్దరు పిల్లలు, బెంగుళూరులో కాపురం ఉంటున్నారు. అనంతపురం మాజీ ఎంపి అనంత రామిరెడ్డి, బైరెడ్డి రాజశేఖరరెడ్డికి సమీప బంధువు. పార్టీ వైపు నుంచి నిర్ణయం ప్రకటించగా, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. 17న ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఉండడంతో చంద్రబాబు బిజీబిజీగా ఉన్నారు. చివరి ప్రయత్నంగా తనకే అవకాశం ఇవ్వాలని చంద్రమోహన్‌రెడ్డి కోరుతున్నట్లు సమాచారం ..ఏం జరుగుతుందో చూడాలి.

సోమిరెడ్డి శృతి ఫైల్ ఫోటో

నేడు ఎన్నికల షెడ్యూల్..!

-అంతా హై అలర్ట్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడనుంది. నేడు మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అధికారులు అప్రమత్తమయ్యారు. ఇసి ప్రకటన వెలువడిన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర పోలీసు బలగాలు నెల్లూరు చేరుకున్నాయి. కవాతు నిర్వహించాయి. ఎన్నికల కోడ్ వచ్చిన వెంటనే నిబంధనలు అమల్లోకి రానున్నాయి. పోలీసులు నిఘా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నారు.

'ఎస్ఐ, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలి'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

దాడికి పాల్పడ్డ వారిపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తమతో అమర్యాదగా వ్యవహరించిన ఎస్ఐ, కానిస్టేబుల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య డిమాండ్ చేశారు. మండలంలోని నరుకూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నరుకూరు గ్రామంలో నివాసముంటున్న సిపిఎంకు చెందిన పచ్చా రాజేష్‌పై అదే ప్రాంతానికి చెందిన కొండారు ఈ నెల 5వ తేదీ దారికాచి దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు పచ్చా రాజేష్ కుటుంబ సభ్యులు నెల్లూరు రూరల్ డిఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. డిఎస్పీ సూచన మేరకు ఎస్ఐ జంపాని కుమార్‌ను ఈ నెల 12వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాట్రెడ్డి రమణమ్మతో కలిశామన్నారు. రాజేష్ పై జరిగిన దాడి కేసు గురించి ఎస్ఐ పట్టించుకోకుండా ఎటువంటి సంబంధం లేని పాపిరెడ్డిపాలెం పరిధిలో సర్వే నంబర్ 497లో వివాదాస్పద భూముల కేసు గురించి తమతో కఠినంగా మాట్లాడడమే కాకుండా కానిస్టేబుల్ మాల్యాద్రి రమణమ్మను కొట్టేందుకు చెయ్యి ఎత్తడం జరిగిందని పేర్కొన్నారు. తమతో అమర్యాదగా ప్రవర్తించిన ఎస్ఐ, కొట్టేందుకు ప్రయత్నించిన కానిస్టేబుల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణమ్మ, సిపిఎం నాయకులు బండి శౌరి, పచ్చా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

లౌకికతత్వానికి కేంద్రం తూట్లు

-సిఎఎ అమలుకు వ్యతిరేకంగా నిరసన

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశంలో బిజెపి, మోడీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ బిల్లును ముందుకు తీసుకొచ్చి లౌకికతత్వానికి తూట్లు పొడుస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. శుక్రవారం పౌరసత్వ సవరణ (సిఎఎ) చట్టం పేరుతో దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి చర్యలను వ్యతిరేకిస్తూ వామపక్షపార్టీలు, ఏపిసిఎల్‌సి, కాంగ్రెస్, ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శన నెల్లూరు నగరంలోని ఎబిఎం కాంపౌండ్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 2019, డిసెంబరు 11వ తేదీన ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఈ పౌరసత్వ సవరణ బిల్లును వ్యతిరేకించినప్పటికీ మూజువాణి విధానంతో బిజెపి ప్రభుత్వం ఆమోదింపచేసిందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆందోళనలు తీవ్రతరం కావడంతో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుందన్నారు. తిరిగి మళ్లీ ఎన్నికల సమయంలో ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి అధికారాన్ని తిరిగి చేజిక్కించుకునేందుకు ఈ పౌరసత్వ సవరణ బిల్లును అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. .ఈ బిల్లును కేంద్రం వెనకకు తీసుకొనేంత వరకు వామపక్షపార్టీలు, మైనార్టీ, క్రిస్టియన్ సోదరులు, కలిసి వచ్చే మేధావులందరిని కలుపుకొని రాబోవు కాలంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ భౌతిక స్వభావానికి భిన్నంగా బిజెపి ప్రభుత్వం మత ప్రాతిపదికన పౌరసత్వం ఇచ్చే విధంగా చట్టాన్ని 2019లో రూపొందించిందన్నారు. ఆ చట్టానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగిన మహోద్యమ ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని అమలు చేయకుండా నిలిపివేసిందన్నారు. తాజాగా ఎన్నికలు జరగనున్న తరుణంలో తిరిగి ఆ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. బిజెపి బడా పారిశ్రామిక వేత్తల నుంచి ఎన్నికల బాండ్ల రూపంలో కోట్లాది రూపాయలు కిడ్‌ప్రో కింద వసూలు చేసిందన్నారు. వసూలు చేసిన నల్ల దనాన్ని ఏవిధంగా బిజెపి సంపాదించిందన్న వివరాలను ప్రజలకు తెలియజేస్తున్న తరుణంలో ఈ పౌరసత్వ బిల్లు అమలు చేసే విధానం ముందుకు తీసుకొచ్చిందన్నారు. ఈ విధానాన్ని ప్రజలందరూ తప్పని సరిగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు.

మాట్లాడుతున్న నాయకులు

మైనారిటీ నాయకులు షమ్మీ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పాలనలో దేశంలో ఓపక్క నిరుద్యోగం, మరో పక్క రైతుల ఆత్మ హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. మైనార్టీలకు అండగా నిలుస్తున్న కమ్యూనిస్టుల చేయి పట్టుకొని, వారి అడుగులో అడుగు వేసి ముందుకు నడిస్తే మతోన్మాదుల ఆటలు దేశంలో సాగవన్నారు. కార్యక్రమంలో లాయర్స్ అసోసియేషన్ (ఐలూ) జనరల్ సెక్రటరీ బ్రహ్మం, సిపిఐ నాయకులు సిరాజ్, ఆవాజ్ నాయకులు ఎస్‌కె రషీద్, సిపిఐ నాయకులు షానవాజ్, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

ఎన్నికల్లో సిపిఎంను ఆదరించండి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న సిపిఎంను రానున్న ఎన్నికల్లో ఆదరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. నగర నియోజక వర్గంలో సిపిఎం చేపట్టిన విస్తృత వార్డుల పర్యటన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 6వ డివిజన్‌లోని శెట్టిగుంట రోడ్డు సెంటర్ నుంచి ప్రారంభమై వైటి నాయుడు వీధి, మౌలా సాహెబ్ వీధి, ఉడ్ హౌస్ సంఘం, శివాజీ నగర్ ప్రాంతాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నగరంలో కాలువ కట్టలపై నివసిస్తున్న ప్రజలకు అనేక సంవత్సరాల నుంచి సిపిఎం అండగా నిలుస్తుందన్నారు. ఇళ్లను తొలగించాలని అనేక సార్లు ప్రయత్నించిన సందర్భంగా సిపిఎం అడ్డుకొని పోరాటం నిర్వహించిందన్నారు. సిపిఎం నాయకులు జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ వార్డుల పర్యటన సందర్భంగా ప్రజల నుంచి విశేష స్పందన కనిపిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపిస్తామని పేర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బీ, పి.సూర్య నారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, చెంగయ్య, కె.పద్మ, సుబ్బమ్మ, చిరంజీవి, నాయకులు నాగయ్య, రాం బాబు, తిరుపాలు, ప్రసాద్, అహ్మద్, నాజున్ని, సిలారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంతంగా నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారులు, డిఎస్‌పిలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎం.హరి నారాయణ్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ,పోలీసు అధికారులతో ఎన్నికల నిర్వహణ పై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా ఏ విధమైన ఫిర్యాదులు రాకుండా ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించా లన్నారు. నామినేషన్ కేంద్రాలలోకి అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతించాలన్నారు. నియోజక వర్గాల్లో సంస్యాత్మకపోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ ముందు రోజు హింసాత్మక సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు రాకుండా అధికారులు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్.పి కె.తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డీఎస్పీలు శాంతి భద్రతల నిర్వహణలో పటిష్టవంతంగా పని చేయాలన్నారు..జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్.పి సి.హెచ్ సౌజన్య, రెవెన్యూ అధికారి లవన్న, కందుకూరు రిటర్నింగ్ అధికారి విద్యాధరి, రిటర్నింగ్ అధికారి మలోల, కావలి రిటర్నింగ్ అధికారి శీనా నాయక్, ఆత్మకూరు రిటర్నింగ్ అధికారి మధులత, ఉదయగిరి రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్, రూరల్, అర్బన్, ఆత్మకూరు, కావలి, కందుకూరు డి.ఎస్.పిలు,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుకు డాక్టర్ శంకర్ రావు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ చీరాల శంకర్ రావుకు తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ, తిరువారూర్‌లో ఎకనామిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవి కుమార్ తెలియజేశారు.2018 లో కళాశాలలో అధ్యాపకుడిగా చేరిన డాక్టర్ శంకర్ రావు హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో ఎకనామిక్స్‌లో పీ.జీ.డిగ్రీని, జవహర్ లాల్ యూని వర్సిటీ, న్యూఢిల్లీలో ఎం.ఫిల్, పీ.హెచ్.డీ పట్టాలను పొందారు. చిన్న వయసులో ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా నియమితులు కావడంపై కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, కమిషనరేట్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

జిల్లా అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి గెలుపునకు బాటలు వేద్దామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు టిడిపి పార్లమెంటు అభ్యర్థి వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు మినీ బైపాస్ లోని బిజెపి కార్యాలయంలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణ రెడ్డి, ముఖ్య నాయకులు భరత్ కుమార్ యాదవ్, సురేంధర్‌రెడ్డి, సురేష్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి తదితరులతో భేటీ అయ్యారు. ముఖ్య నాయకులతో వివిధ అంశాలపై చర్చించారు. బీజేపీ నాయకుల క్రమశిక్షణ చాలా బాగుంటుందని ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేసి ఎంపి అభ్యర్థిగా నన్ను, సిటీ ఎమ్మెల్యేగా నారాయణను రూరల్ ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డినీ గెలిపించాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని అవ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తాళ్లపాక అనురాధ, మారం విజయలక్ష్మి, రూప్‌కుమార్ యాదవ్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

గ్రూప్-1 పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

- జిల్లాలో 13 కేంద్రాల్లో ఈనెల 17న పరీక్ష

- హాజరుకానున్న 6,954 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా ఈనెల 17న జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ 1 పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని డిఆర్ఒ లవన్న అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో గ్రూప్-1 పరీక్షలు నిర్వహణపై సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో డిఆర్ఒ లవన్న, ఏఎస్పీ సౌజన్య, ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు ఆరోగ్య రాణి, ఆర్ సునీత అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 13 పరీక్ష కేంద్రాల్లో ఈనెల 17న ఉదయం, మధ్యాహ్నం నిర్వహించే గ్రూప్ 1 పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 6,954 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు మొదలగు అన్ని వసతులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని, విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. ఏపీపీఎస్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఎపిఎస్‌ఆర్‌టిసి అధికారులు బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లయజనింగ్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న అధికారులు

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

గ్రూప్ 1 పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థుల సందేహాల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు డిఆర్ఒ తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే 0861-2331261 నెంబర్లో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో సమన్వయ అధికారులు కన్నమ నాయుడు, సుస్మిత, సాంబశివారెడ్డి, సత్యవాణి, నాగరాజు, వెంకట్రావు, చిరంజీవి, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గ అభివృద్ధి కృషిచేస్తానని కందుకూరు టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. తపై నమ్మకంతో తెలుగుదేశం - బిజెపి - జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా నన్ను ప్రకటించినందుకు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్, అచ్చం నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో కందుకూరు ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీకి గిఫ్ట్ గా అందిస్తానన్నారు.శుక్రవారం నాగేశ్వరరావు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసిపి పరిపాలనతో ప్రజలు ఇప్పటికే విసుగు చెందారన్నారు.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కేవలం చంద్రబాబు నాయుడు వల్ల మాత్రమే అని నమ్మి ఈసారి టిడిపికి పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి దారుణంగా ఓడిపోబోతున్నారని తెలిపారు.కందుకూరు నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే మొదటి లక్ష్యమన్నారు. రాళ్లపాడు రిజర్వాయర్ రైతులకు సాగునీరు సకాలంలో అందించడం, రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు న్యాయం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెడతానన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కె.కుసుమకుమారి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు



ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోరుతూ, శంఖారావం కార్య క్రమాన్ని నిర్వహించడంలో భాగంగా ఆయన సతీమణి ఇంటూరి సౌజన్య కేసరిగుంట కాలనీలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. పూర్తిగా పేదలు నివసించే ఈ కాలనీలో, సౌజన్య కరపత్రాలు పంచారు.కార్యక్రమంలో అత్తంటి రత్తయ్య, చుండూరి శ్రీను, దామా రాంబాబు, మల్లవరపు సీత, షేక్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని బాలుర హైస్కూల్లో శుక్రవారం పాఠశాలలోని 150 మంది 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను నక్షత్ర ఐఐటి అకాడమీ చైర్మన్ శ్రీనివాసులు.నక్షత్ర ఐఐటి అకాడమీ చైర్మన్ శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు రానున్న పరీక్ష సమయంలో చదువుపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఇంకా మరెన్నో విజయాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో నక్షత్ర ఐఐటి అకాడమీ ప్రిన్సిపల్ జార్జ్, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఓటరు జాబితాలో జాగ్రత్తలు

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది.గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇన్‌ఛార్జ్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత రెండేళ్లలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు , లోకేష్ , భువనేశ్వరి పర్యటనలు, ఇంకా అనేక కార్యక్రమాలు విజయవంతం కావడంలో మీ కృషి చాలా ఉందన్నారు. ఓటరు జాబితాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. సమావేశానికి పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు, తిరుపతి పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ముగిసే వరకు బాధ్యతాయుతంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్ నుంచి రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సెక్టోరల్ పోలీస్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నందున, నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు సెక్టోరల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్‌లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కు ముందు, పోలింగ్ జరిగేటప్పుడు, పోలింగ్ తరువాత ఈ మూడు ప్రక్రియలు చాలా ప్రధానమని, అలాగే ఈవిఎంల మేనేజ్మెంట్ పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్లకు డోర్ టు డోర్ ఓటరు స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా అందించే బాధ్యత సెక్టోరల్ ఆఫీసర్లదే అన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అప్పగించే ఈవిఎంలు, స్టేషనరీ నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద అందించే ప్రక్రియ వరకు సెక్టోరల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యతన్నారు. అన్ని రకాల సర్టిఫికెట్లను పూర్తిగా చెక్ చేసుకుని రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు ఏ చిన్న సమస్య ఏర్పడిన ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలిపి, తగిన పరిష్కారం చేయాలన్నారు. తమ పరిధిలోని సెక్టోరల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందుగానే పూర్తి చేసుకునేలా సన్నద్ధం కావాల న్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసేలా తమ వంతు కృషి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ లవన్న, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ పసుపులేటి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

వాస్తవాలను వక్రీకరించొద్దు:ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు

పూకోడ్ వెటర్నరీ యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్యపై వాస్తవాలను వక్రీకరించి ఎస్ఎఫ్ఐపై రైట్‌వింగ్ శక్తులు దాడులకు పాల్పడుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి.నరేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి.నరేంద్ర మాట్లాడుతూ ఆత్మహత్యకు రెండు రోజుల ముందు విద్యార్థిపై తీవ్రంగా దాడి జరిగిందని, కళాశాలలో ప్రాథమిక విచారణ, పోస్టుమార్టం నివేదికలో నిర్ధారణ అయిందన్నారు. 12 మంది విద్యార్థులను కళాశాల యాజమాన్యం సస్పెండ్ చేసిందన్నారు. ఈ సమస్యకు కారణమైన నలుగురు సభ్యులను ఎస్ఎఫ్ఐ బహిష్కరించిందన్నారు. పోలీసు అధికారులు విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తూ ప్రకటన విడుదల చేసిందన్నారు. ఇదంతా జరిగిన తర్వాత ఉద్దేశపూర్వకంగానే ఎస్ఎఫ్ఐ పరువు తీయడానికి, విద్యార్థుల మధ్య గొడవను రాజకీయం చేయడానికి ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఎస్ఎఫ్ఐ ఇటువంటి చర్యలను ప్రోత్సహించదని, దాడులకు పాల్పడిన వారిని రక్షించదన్నారు. క్యాంపస్‌లో విద్యార్థిపై దాడి జరగడం, ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థి మరణాన్ని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ప్రస్తుతం ఈ కేసులో నిందితులందరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, అంతే కాకుండా ఈ కేసులో సిబిఐ విచారణ జరిపిస్తామని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తండ్రికి కేరళ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె. అనుశ్రీ సెంట్రల్ ,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు హసన్ ముబారక్ విద్యార్థి ఇంటిని సందర్శించి న్యాయ సహాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. క్యాంపస్‌లలో ప్రజాస్వామిక, లౌకిక పోరాటాన్ని చేపట్టి విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎస్ఎఫ్ఐ పనిచేస్తోందన్నారు. వెటర్నరీ క్యాంపస్‌లో జరిగిన ఇటువంటి ధోరణులను ఎస్ఎఫ్ఐ ప్రోత్సహించదని వారు మీడియా ముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి చరణ్, చందు, మధు, జిల్లా కమిటీ సభ్యులు సుమన్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

'ఆర్ఎస్ఆర్' స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో శుక్రవారం ఆర్ఎస్ఆర్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా బాలబాలికలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యనందించే లక్ష్యంతో పాఠశాల ఉన్నత ప్రమాణాలతో ముందుకు సాగడం హర్షణీయమన్నారు. ఇందుకు కృషి చేస్తున్న బోధన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి, చంద్రజ్యోతి, పరిపాలనాధికారి ఆర్ వి రమణారెడ్డి, శ్రీశైలం బోర్డు సభ్యుడు జగదీష్ రెడ్డి, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి కందుర్తి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి-కావలి : శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు "డయల్ యువర్ డిఎం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపిఎస్ ఆర్టిసి కావలి డిపో మేనేజర్ రావూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు 9959225643 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని, వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ డయల్ యువర్ డిఎం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని ఆయన వివరించారు. కావున తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

హామీలు అమలు చేశాం..

ప్రజాశక్తి-సంగం : వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసినట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెరమన గ్రామంలో శుక్రవారం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయభేరి యాత్ర నిర్వహించారు. విజయభేరి యాత్ర నిర్వహించారు. విజయభేరి యాత్ర కొచ్చిన ఎంఎల్ఎకు సంగం పిఎసిఎస్ అధ్యక్షులు శివమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో విజయభేరియాత్ర తప్పెట్లు, డీజే చప్పుళ్ల మధ్య వైభవంగా సాగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. సిఎం జగన్‌మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చారన్నారు. సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఒక్క రూపాయి అవినీతి లేకుండా రూ.2 లక్షల 50వేల కోట్లు ప్రజలకు నేరుగా అకౌంట్లో వేశారని తెలిపారు. రాబోయే ఎన్నికలో వైసిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సంబూరు రమణమ్మ, వైసిపి నాయకులు కమతం కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇనుప బారికేడ్లు వితరణ

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కోవూరు పోలీసులు రహదారి భద్రతకు ఉపయోగించే ఐదు ఇనుప బారికేడ్లను కోవూరు ఎస్ఐ రంగనాథ్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు గానూ ఈ 5 ఇనుప బారికేడ్లను కోవూరు పోలీస్ స్టేషన్‌కు వితరణగా అందజేసినట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీపుమార్, తదితరులున్నారు.

ఈద్గా అభివృద్ధి పనులు ప్రారంభం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఈద్గా అభివృద్ధి పనులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. మండల పరిషత్ అభివృద్ధి నిధుల ద్వారా ఈ పనులు చేపట్టామన్నారు. నూతన బోరును ప్రహరీ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ముందుగా ఈద్గా మసీద్ మౌలానా సయ్యద్ అఫ్రోజ్ దువా చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లీం సోదరులు మండల అధ్యక్షురాలు మూల పద్మజ వినయ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ ఎస్థాని, బిట్-2 ఎంపిటిసి షేక్ పెద్ద మస్తానీ ఎస్థాని, ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్థాని, వార్డ్‌మెంబర్ ఉప్పుటూరి శీను, జామియా, మసీద్ ముతవల్లి, దస్తగిరిసా, వైసిపి నాయకులు పెంచలయ్య, సురేష్, సుభాని, ముస్లీం యూత్, తదితరులు పాల్గొన్నారు.

బాలామృతం పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని 1, 2 అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం ప్రాజెక్ట్ సిడిపిఒ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే బాలామృతం చిన్నారుల ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు దివ్య ఔషధంగా పనిచేస్తుందన్నారు. పోషకాహారంపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలు తీసుకునే ఆహారంలో కొన్ని ముఖ్యమైన పోషకాల లోపం ఉంటుందన్నారు. వారిలో పోషకాలు లోపాన్ని నివారించేందుకు బాలామృతం ఉపయోగకరమన్నారు. బాలామృతాన్ని కాల్షియం, విటమిన్ ఎ, బి కాంప్లెక్స్‌లకు అదనంగా కలిపిన గోధుమపిండి, శెనగపప్పు, నూనెలు, పంచదారతో పోషకాలను చేర్చి తయారు చేస్తారన్నారు. పోషకాహారం తీసుకొని మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యమ్మ, సల్మా, హెల్పర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

'వైఎస్ఆర్‌టిఎ'కు ప్రభుత్వం గుర్తింపు

ప్రజాశక్తి-అనంతసాగరం : ఎపి వైఎస్ఆర్ టీచర్ అసోసియేషన్‌కు ప్రభుత్వ గుర్తింపు జిఒను ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసినట్లు రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ సెక్రటరీ మెటుకూరు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు సత్యాలా దానియేలు, మండల అధ్యక్షురాలు నీరుకట్టు శ్రీలత ధన్యవాదాలు పేర్కొన్నారు. 2011లో స్థాపించిన వైఎస్ఆర్ టీచర్ అసోసియేషన్ సంఘానికి గుర్తింపు కోసం ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కృషి చేశారని ఆయనకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు సమస్యలపై కృషి చేస్తుందన్నారు.

సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-కావలి : కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో కాంట్రాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని తక్షణం రెగ్యులర్ చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే జీతాలు, పే స్కేళ్లు ఇచ్చి ఆదుకోవాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు, సామాజిక మహిళా కార్యకర్త, చాకలకొండ శారద ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయినపుడు చదువులు మధ్యలోనే మానేసిన ఆడపిల్లల కోసం కస్తూర్బా బాలికా రెసిడెన్షియల్ విద్యాలయాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నెలకొల్పి, వారికోసం ప్రత్యేకంగా కొన్ని గ్రామాలకు కేంద్రాల్లో విశాలమైన భవన సముదాయంతో నెలకొల్పారని తెలిపారు. బోధన, బోధనేతర సిబ్బందిని "కాంట్రాక్ట్ బేసిస్"పై ఏర్పాటు చేశారన్నారు. 2004-2024 అంటే 20యేళ్లుగా వారు ప్రభుత్వాలు మారినా కాంట్రాక్ట్ బేసిస్‌లోనే అతి స్వల్ప వేతనాలతో అత్యంత బరువైన విధులు నిర్వహిస్తున్నారన్నారు. అక్కడి ప్రిన్సిపల్‌కే రూ.30వేలు నెల జీతం అయితే, ఇక ఇతర ఉపాధ్యాయులకు, సిబ్బందికి మరెంత స్వల్ప నెల జీతాలో అర్ధమవుతుందన్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న ఆ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ కూడా ప్రవేశపెట్టడం సంతోషమేనన్నారు. అసంఘటిత రంగంలోని పనివారి కన్నా హీనంగా విధినిర్వహణ చేస్తున్న వారికి నెలజీతాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తొడుగుపల్లి గ్రామానికి చెందిన టిడిపి గ్రామ తెలుగు యువత అధ్యక్షులు నాగేంద్ర, టిడిపి గ్రామ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నక్కల నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యనిర్వహణ కార్యదర్శి మాదినేని వెంగళరావు శుక్రవారం జరిగిన టిడిపి ఆత్మీయ సమావేశానికి ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తమ గ్రామబూత్‌లో టిడిపికి అత్యధిక మెజార్టీ చూపిస్తామన్నారు.

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-మర్రిపాడు : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలు పల్లివోలు, తిక్కవరం, మర్రిపాడు గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా ఎస్‌పి, డిఎస్‌పి ఆదేశాల మేరకు కవాతు నిర్వహించామన్నారు.

డైలీ కార్మికులను అవుట్‌సోర్సింగ్‌లో చేర్చాలి

- ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా

వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి పట్టణంలో డైలీ కార్మికులుగా సుమారు పది సంవత్సరాల నుండి పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను అవుట్ సోర్సింగ్‌లో చేర్చాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్మికులు ఆర్‌డిఓ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయంలో ఎ.ఒ కృష్ణ ప్రసాద్‌కు అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.రెహనా బేగం మాట్లాడుతూ కావలి పట్టణంలో ఐదు సంవత్సరాల నుండి అతి కొద్ది వేతనాలతో ఎక్కువ పనులు కార్మికులు చేస్తూ ఉన్నారని తెలిపారు. వీరందరూ ఎక్కువ శాతం దళితులేనని, ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పారిశుధ్య పనులు చేసి ప్రజల ఆరోగ్యానికి కాపాడారన్నారు. అప్పుడు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కార్మికులకు ఎంత సహాయం అందించినా ఇంకా రుణపడే ఉంటామని కితాబు కూడా ఇచ్చారని తెలిపారు. ఇప్పటికీ తక్కువ జీతాలతో ఈ కార్మికులు పనులు చేస్తున్నారన్నారు. పట్టణ అవసరాల మేరకు నెల క్రితం 27మంది కార్మికులను పెంచుకునేందుకు జిల్లా కలెక్టర్ పర్మిషన్ ఇచ్చారని, దానిని ఇక్కడ మున్సిపల్ అధికారులు గోప్యంగా ఉంచి, అధికార పార్టీ అండతో కొత్తవారిని నియమించుకోవాలని ప్రయత్నించడం చాలా దారుణమన్నారు. ఇప్పటికే చాలా తక్కువ జీతాలతో పనులు చేస్తున్న ఈ కార్మికులను అవుట్‌సోర్సింగ్‌లోకి తీసుకోవడం మంచిదని, అందుకు అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఐయితే కార్మికులను నియమిస్తే పెద్దఎత్తున ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణ అవసరాల మేరకు కార్మికులను పెంచుకునేందుకు సుమారు నెల క్రితం జిల్లా కలెక్టర్ 27మందిని అవుట్‌సోర్సింగ్‌లో నియమించుకోవచ్చని పర్మిషన్ ఆర్డర్ ఇచ్చారని ఆ ఆర్డర్‌ను అధికారులు గోప్యంగా ఉంచారని తెలిపారు. దాని అంతర్యం అధికార పార్టీ నాయకుల కొత్త వారిని నియమించుకోవాలనే ఉద్దేశంతో ప్రయత్నాలు చేస్తున్నారన్నారని, అందుకని ఈ విషయాన్ని గోప్యంగా దాస్తున్నారని తెలియజేశారు. ఈ విషయంలో స్థానిక ఎంఎల్ఎ చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ ఇచ్చిన 27మంది నియామకాల ఉత్తర్వుల ప్రకారం ఇప్పటికే పనిచేస్తున్న పాత వారినే నియమించే దుకు కృషి చేయాలని ఆ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు కూడా చెప్పాలని కోరారు. కాదని, కొత్తవారిని నియమిస్తే ఈ పోరాటం ఉధృతంగా కొనసాగుతుందని తెలియ జేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, ఎం.పోలయ్య, ఎన్‌కె.షాన్‌వాజ్, యూనియన్ నాయకులు తురక సీనయ్య, చిదురు మహేష్, ఒంగోలు రమేష్, వరదు జేమ్స్, మహిళా నాయకులు అప్పాలి జ్యోతి, నారాయణమ్మ, గద్దె రాగమ్మ, సుకన్య, చిన్నమ్మ కార్మికులు పాల్గొన్నారు.

మతోన్మాద పార్టీని ఓడించాలి

మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

ప్రజాశక్తి-జలదంకి

2024 ఎన్నికలలో మతోన్మాద పార్టీ బిజెపి దాని మిత్రపక్షాలైన టిడిపి, జనసేనలను ఆర్థిక పరిస్థితిని అధోగతి పాలు చేసిన వైసిపిని ఓడించి, వేదల పార్టీ సిపిఎం ఇండియా బ్లాక్ గెలిపించాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం జలదంకిలోని సురె చెంచురెడ్డి భవనంలో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశాన్ని ఎం.ఆంథోనీబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో బిజెపి మతోన్మాద వైఖరిని ప్రశ్నించకుండా ఉన్న టిడిపి, జనసేనలను రాష్ట్ర ప్రజా జీవితాన్ని దుర్భరం చేసిన వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ, ఆమ్‌ఆద్మీ, విసికె, జై భారత్ కాంగ్రెస్ పార్టీలతో కూడిన ఇండియా బ్లాక్ తరఫున పోటీ చేసే పార్టీలను, అసెంబ్లీ అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. దేశ సమైక్యత కాపాడుకు నేందుకు, వ్యవసాయ రంగాన్ని కాపాడు కోవాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడాలని, మతోన్మాదకర విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలని, ఇండియా బ్లాక్‌ను గెలిపించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజాసమస్యలు పట్టించుకోని పార్టీలను ప్రజలు, విద్యావంతులు, కార్మికులు దూరంగా పెట్టాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, మండల నాయకులు గడ్డం మాల్యాద్రి, రావి మాల్యాద్రి, ఆదాల సురేష్, వై.వెంకటస్వామి, సిహెచ్ వినయ్, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతిరెడ్డిని కలిసిన ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి-కొడవలూరు : కోవూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని నెల్లూరులోని వారి నివాసంలో శుక్రవారం పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మద్దిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిటిసి గరికపాటి రాజేంద్ర, టిడిపి నాయకులు మద్దిపాటి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

- చంద్రబాబు నాయుడు పునరాలోచన చేయాలి : పోలంరెడ్డి

మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

ప్రజాశక్తి-కొడవలూరు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునరాలోచన చేయాలని నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలుస్తానని మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు నార్త్ రాజుపాలెం బిసిఆర్ ప్రాంగణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నా కుమారుడు దినేష్ రెడ్డి ను రాజకీయాలకు తీసుకురావాలని ఆలోచన లేదన్నారు. నారా చంద్రబాబు నాయుడు యువతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలించాలని కోరడంతో నా కుమారుడు రాజకీయాల్లోకి తీసుకురావాల్సి వచ్చిందన్నారు. అందుకే కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జిగా దినేష్ రెడ్డి పేరును ప్రకటించిన తరువాత నియోజకవర్గంలో నాతో తిరుగుతూ రాజకీయాల గురించి పరిచయం చేసుకున్నారన్నారు. తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని, చంద్రబాబు నాయుడు పునరాలోచన చేసుకోవా లన్నారు. లేనిచో కార్యకర్తలకు అండగా నిలిచి తుది నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపికి మాజీ ఎంఎల్ఎ వంటేరు రాజీనామా

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం బాపూజీనగర్‌లోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యులు పదవికి రాజీనామా చేస్తూ, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉంటే తనను కార్యాకర్త కన్నా హీనంగా చూశారని వాపోయారు. 2014, 2019ఎన్నికల్లో కావలి, ఉదయగిరి వైసిపి అభ్యర్థుల గెలుపునకు గతంలో పనిచసి, గెలిపించానన్నారు. పార్టీలో ఆత్మాభిమానం చంపు కొని ఉండలేకే రాజీనామా చేస్తున్నానన్నారు. అన్ని పార్టీల నుంచి ఆహ్వానాలు అందుతున్నాయని, ఇప్పటికి ఏ పార్టీలో చేరాలని అనుకోలేదన్నారు. తన అనుచరులు, శ్రేయోభిలాషులతో చర్చించి, త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు.

ఆస్తి కోసం ఘర్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తికోసం చెలరేగిన వివాదం హత్యాయత్నానికి దారితీసింది. వివరాల మేరకు.. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాగేంద్రపురం ప్రాంతానికి చెందిన శేషగిరి తన తమ్ముడైన వెంకటేశ్వర్లు మధ్య భూ వివాదం కొనసాగుతుంది. కొంతకాలం నుండి ఇరు కుటుంబాల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. గ్రామపెద్దలు ఇరు కుటుంబాలను రాజీ చేయడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. శేషగిరిపై కక్ష పెంచుకున్న వెంకటేశ్వర్లు తన మనవరాలు స్వప్నపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన స్వప్నను జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు పరిశీలించి విచారిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వినతి

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని అభయ ఆంజనేయస్వామి టెంపుల్ నుండి రాఘవేంద్ర కళ్యాణ మండపం (పాత సినిమా హాల్) వరకు రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు పంచాయతీరాజ్ డిఇఇ కలవడంతో ఈ రోడ్డు తమ పరిధిలో లేదని, ప్రాజెక్ట్ (పిఐయు) డిపార్ట్‌మెంట్ అధికారులను కలవాలని డిఇఇ సిపిఎం నాయకుల కు వివరించారు. వెంటనే ప్రాజెక్ట్ అధికారితో (పిఐయు) ఫోన్లో మాట్లాడారు. ప్రాజెక్ట్ అధికారి సుమన్ పరిశీలిస్తానని సానుకూలంగా స్పందించి నట్లు సిపిఎం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు బైపాస్ రోడ్డు (అభయ ఆంజనేయ స్వామి టెంపుల్) వద్ద నుండి రోడ్డు అధ్వాన పరిస్థితిలో ఉందన్నారు. ప్రజలు వాకింగ్ పోలేని పరిస్థితిలో రోడ్డు పెద్దపెద్ద గుంతలతో నెలకొని ఉందని తెలిపారు. అటువంటి అధ్వానమైన రోడ్డును ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎంఎల్ఎ ఆ ప్రాంతం గుండా పోతూ.. వస్తూ.. ఉంటారు కానీ కనీసం ఆ రోడ్డు మరమ్మతులు చేపించలేదని వారు ఆవేదన చెందారు. ఎన్నికల ముందు అయినా ఆ రోడ్డు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న పాలకవర్గం అధికార పార్టీ రోడ్డును ఎన్నికల ముందే రోడ్డు మరమ్మతులు చేయాల్సిందిగా సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధాని, ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి, లక్కు కృష్ణప్రసాద్, అధ్యక్షులు కృష్ణమోహన్, వాగాల శ్రీహరి, రమణయ్య, తదితరులున్నారు.

వలంటీర్లు రాజకీయాలు చేస్తే జైలుకే..

మాట్లాడుతున్న ఎస్ మల్లి

ప్రజాశక్తి-కావలి : వలంటీర్లు గ్రామాలలో రాజకీయాలు చేస్తే జైలు పాలవుతారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శుక్రవారం కావలి పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పడి అందులోనూ 50ఇళ్లకు ఒక వలంటీర్‌ను పెట్టారని తెలిపారు. అధికార పార్టీ మీటింగ్‌లకు, అంగన్‌వాడీ వర్కర్లను ఆశా వర్కర్లను, యానాది కాలనీలపై పడి మీటింగ్‌లకు తీసుకొని వెళ్లేందుకు వలంటీర్లను ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. ప్రజాసేవ కన్నా అధికార పార్టీ సేవకే ఐక్యమై చేస్తున్నందు వల్ల ఎన్నికల కమిషన్ దృష్టికి దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, ఎలక్షన్ కమిషనర్ అందరూ కూడా వలంటీర్లను ఎన్నికలకు దూరంగా ఉండాలని తెలియజేశారన్నారు. ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి బాధ్యతలు వలంటీర్లకు అప్పచెప్పొద్దని తెలిపారు. అలా చెప్పినప్పటికీ దళిత, యానాది కాలనీల్లో మీటింగ్‌లు పెట్టి, రాజకీయ అవతారాలు వలంటీర్లు ఎత్తుతున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో 'అమ్మఒడి' రాదని, 'చేయూత' ఇవ్వమని ఎలాంటి సంక్షేమ పథకాలు రావని వలంటీర్లు బెదిరిస్తున్నారని తెలిపారు. బెదిరిస్తే మాత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టిస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా నమోదైన కేసులు ప్రతి ఎన్నికల్లో ఇబ్బందుల పాలవ్వాల్సి వస్తుందన్నారు. కాబట్టి వలంటీర్లు రాజకీయాల జోలికి పోకుండా పేదవారిని బెదిరించకుండా ఉండాలని తెలిపారు. సంక్షేమ పథకాల విషయంలో ఓట్లు వేయకుంటే సంక్షేమ పథకాలు రావని బెదిరిస్తే కేసులు నమోదు అవుతాయని తెలిపారు. వలంటీర్ల భవిష్యత్తు సర్వనాశనం అవుతుందని తెలిపారు. వలంటీర్లు రూ.5వేల కోసం చేస్తున్న ఉద్యోగాలు వదిలి, శాశ్వత ఉద్యోగాల కోసం ప్రయత్నం చేయాలని కోరారు. జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి లక్ష్మయ్య, ముక్కు మోహన్‌రావు, కంకణాల ఏడుకొండలు, జెడ్డా వాసు, జనార్ధన్‌రావు తదితరులున్నారు.

మాట్లాడుతున్న జెబిఎన్‌పి నాయకులు

'జెబిఎన్‌పి'లో చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలోని బుడంగుంట గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలపై జై భారత్ నేషనల్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సభ పేరిట రోజులుగా సర్వే నిర్వహించారు. ప్రతి గడపకు సమస్యలు తెలుసుకునే భాగంగా కావలి కన్వీనర్ అండ్ ఎంపి అభ్యర్థి నరేంద్ర ముప్పాళ్ల, తెలంగాణ, ఎపి యూత్ ప్రెసిడెంట్ ఎన్.సిద్దు పాల్గొన్నారు. గ్రామస్తుల మాట్లాడుతూ గ్రామంలో నీటి సదుపాయం గత కొన్ని సంవత్సరాలుగా లేదని, వాటర్ ట్యాంక్ ఉన్న నిరుపయోగంగా ఉందని, డబ్బులు పెట్టి నీటిని కొనుగోలు చేస్తున్నామని, ప్రజాప్రతినిధులకు విన్నవించి పట్టించుకోని పరిస్థితిలో ఉన్నారని వివరించారు. వార్డ్ మహిళ, యువకులు, విద్యార్థి కమిటీలు ఏర్పాటు చేశారు. మహిళా అధ్యక్షులుగా పరిమళ, యూత్ అధ్యక్షులుగా సాయి, విద్యార్థి నాయకులుగా పర్వీన్, కమిటీ సభ్యులు 40మందితో కమిటీ ఏర్పాటు చేశారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం కావలి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన వైసిపి నాయకులు టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. సర్వాయిపాలెం పంచాయతీ నుండి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో కావలి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 6వ వార్డు మెంబర్ సందు వెంకయ్య, కల్లు గీత సొసైటీ ప్రెసిడెంట్ సందు వెంకటేశ్వర్లు, సందు వసంతయ్య, సీనయ్య, గుడిపల్లి సోమయ్య, గుడిపల్లి వెంకటరావు, మన్నెం నారాయణ, తుళ్లూరు పోతురాజు, పైండి ప్రసాదు, మన్నెం తిరుపతి, పైండి తిరుపతి, పైండి పొట్టయ్య, మన్నెం పుటయ్య, ఉప్పాల హరిబాబు, మంగళ చిన్న, మంగళ రవి, మాతయ్య, శివ, గుండెమడుగుల జార్జ్, మంగళ శంకర్, చాట్ల చిన్న, తదితరులు టిడిపిలో చేరారు. వారికి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి జంపాని శీనయ్య, ఉప్పాల వెంకయ్య, సందు వెంకయ్య, కోరా పొట్టెయ్య, మన్నెం తిరుపతి, తదితరులున్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు శుక్రవారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు గురువారంతో ముగియగా, ద్వితీయ సంవత్సరం చివర పరీక్ష గురువారంతో ముగిసినట్లు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ తెలియజేశారు. ద్వితీయ సంవత్సరం చివరి పరీక్ష రోజు మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు 880మందికి గానూ 834మంది హాజరు కాగా 53మంది గైరహాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

'విజయలక్ష్మి' ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా కావలికి చెందిన మాజీ కౌన్సిలర్ అమరా విజయలక్ష్మి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, 15మంది డైరెక్టర్లు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి : వైసిపి నెల్లూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జి విజయసాయిరెడ్డిని ఉదయగిరి వైసిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం నెల్లూరులో ఆయనను జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో వైసిపి గెలిచేలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులు చదవాలి

మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కావలి : విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు అధ్యాపకుల మార్గదర్శనంలో విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని నెల్లూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి టిడిపి అభ్యర్థి కావ్యా క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. భవితకు బంగారు బాటలు పడాలంటే రాష్ట్రానికి విజనరీ సిఎంగా నారా చంద్రబాబు గెలవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో వారు మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు అధ్యాపకుల మార్గదర్శనంలో సమున్నత చదువులు చదవాలన్నారు. అభిరుచికి తగిన విభాగాన్ని ఎంచుకుని అందులో అతి సూక్ష్మస్థాయిలో నైపుణ్యాలు సాధించాలన్నారు. చదువులకు తగిన కొలువులు రావాలంటే అవకాశాలను మనమే సృష్టించుకోవాలన్నారు. యువత ఉపాధి కల్పనలో కీలకం పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక వృద్ధి జరగాలన్నారు. అది జరగాలంటే దూరదృష్టితో ప్రభుత్వ పాలసీలు రూపొందించుకుని, సంపద సృష్టించుకునే వ్యవస్థీకృత విధానాలు అమలు చేసే నాయకత్వం ఉండాలని తెలిపారు. రాష్ట్రం బాగుండాలన్నా, చదువుకున్న విద్యార్థుల జీవితాలకు సార్థకత రావాలన్నా, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలన్నారు. ఓటు వజ్రాయుధం కన్న శక్తివంతమైనదని, రాష్ట్ర భవితను దృష్టిలో పెట్టుకుని మీ తొలి ఓటు వేయడంలో వివేకంతో వ్యవహరించాలన్నారు. ఎంపిగా తనను, ఎంఎల్ఎగా కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

పంట పొలాల్లో సందర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి మండల పరిధిలోని ట్రైనీ మెంటర్‌లు రైతు శాస్త్రవేత్తల పంట పొలాల్లో సందర్శన చేశారు. శుక్రవారం జిల్లా ప్రకృతి వ్యవసాయం విభాగం రీజనల్ టెక్నికల్ కోర్డినేటర్ రవిచంద్ర ప్రసాద్ పాల్గొని రైతు శాస్త్రవేత్తలు సొంత పొలాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ ఆదాయం వచ్చే మోడల్స్‌ను వేసి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి కూడా మోడల్స్ గురించి వివరిస్తూ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంలో ఇంకా మెరుగైన పద్ధతులు, పలుపంటల గురించి ఎక్కువ రకాల పంటలు పైన రీసెర్చ్ చేసి రైతులకు మోడల్స్ గురించి వివరించేలా తయారీ కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో మెంటార్స్ సుధారాణి, మోడల్ మేకర్ ఎం.సురేష్, మాస్టర్ ట్రైనర్ ఆశీర్వాదం, రైతు శాస్త్రవేత్తలు కృష్ణవేణి, బాలిరెడ్డి, నాగలక్ష్మి, కిరణ్, యేసోబు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి-అనంతసాగరం

మార్చి 18వ తేదీ నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు మండలంలోని పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఇఒలు ఎం బాలకృష్ణారెడ్డి, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలోని సోమశిల, అనంతసాగరం, రేవూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. 8 ప్రభుత్వ పాఠశాలలు 272మంది పదో తరగతి విద్యార్థులు, ప్రయివేట్ పాఠశాలల పదో తరగతి విద్యార్థులు 80మంది మొత్తం 352మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరవుతున్నారని, సప్లమెంటరీ విద్యార్థులు 72మంది హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా మంచినీళ్లు, మౌలిక వసతులు, వైద్యం ఏర్పాట్లు చేశామన్నారు.

చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వినియోగదారులకు రక్షణ కల్పించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. నేడు వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినం సందర్భంగా అయన మాట్లాడుతూ తూకాల్లో తేడాలు, ధరల్లో వ్యత్యాసం, కల్తీల జోరు ఎక్కడ చూసినా కనపడుతుం దన్నారు. ప్రతి వినియోగదారుడు నష్టపోయినప్పుడు రసీదు తీసుకొని వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందాలని తెలిపారు. ప్రజలు, పౌర సంస్థలు నిరంతరం ప్రజలను చైతన్య పరిచి, సమాజంలో కల్తీలు లేని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి చట్టాలను పటిష్టంగా అమలు చేసి వినియోగదారులకు రక్షణ కల్పించాలన్నారు.

In The Court of The VI th Addl. District Cum Family Judge : Nellore.

G.W.O.P.No.96 / 2024

Chalamcharla Gopinath - Petitioner

Vs

Chalam Charla Sravani - Respondent

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ నెంబరు పిటిషనరు section 7 hindu minor and guardian act - 1956 R/W section 25 of guardian and ward act ప్రకారం పిటిషనరు అయిన Chalamcharla Gopinath గారి మైనరు పిల్లలు అయిన 1. Chalamcharla Sai Chaithra మరియు 2. Chalamcharla Anjali గార్లను పిల్లలు తల్లి అయిన Chalam Charla Sravani గారి కష్టడీ నుండి మేజర్లు అయ్యే వరకు తండ్రి గారికి మైనరు పిల్లలును స్వాధీనము చేయమని కోరుచూ పై వారికోర్టులో G.W.O.P.No.96 / 2024 పిటిషన్ దాఖలు చేయగా ఆక్షేపణలు ఉన్నయెడల **తే23-03-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ పోట్లూరి శ్రీనివాసులు, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనరు తరపు న్యాయవాది, కావలి.

CHANGE OF NAME

I, SHAIK NAJUNNI BEGUM (Old Name), Residing at Adurupalli Village, Chejarla Mandal, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SHAIK NAJUNI** (New Name) W/o. SHAIK MASTAN.

CHANGE OF NAME

I, SHAIK DILEEF (Old Name) Resident of 28-1-721, 1st Street, Maruthi Nagar, HP Petrol Bunk, Mypadu Gate, Nellore-524002, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SHAIK DELEEF** (New Name) S/o. SHAIK KALESHA.

బిఎల్‌ఒలతో తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్, ఎంపిడిఒ జమీఉల్లా ఆధ్వర్యంలో బిఎల్‌ఒలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్, ఎంపిడిఒ జమీవుల్లా మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల ఏర్పాట్లు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని బిఎల్‌ఒలతో నిర్వహించామని తెలిపారు. ఇఒపిఆర్‌డి సిహెచ్ శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఆరోగ్యమే మహా భాగ్యమని అన్న చందంగా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఎంపీడీఓ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకన్నపాలెం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీడీఓ నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలో ఎటువంటి ఖర్చులు లేకుండా ఉచితంగా చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా ఉచితంగా చికిత్సలు చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా విలేజ్ హెల్త్ క్లినికల్‌లో ఉండే డాక్టర్ల సూచన మేరకు గ్రామ వాలంటీర్ల సహాయంతో వారి ఇంటి వద్దకే మందులు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా పేదలు ఆరోగ్యంగా వుండాలన్న ఉద్దేశ్యంతో ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమా న్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. నేత్ర వ్యాధులకు కూడా జగనన్న ఆరోగ్య శిబిరంలో ఉచిత చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. జగనన్న ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిబ్బంది వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు వైద్య చికిత్సలు పొందారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సచివాలయం ఉ ద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్మార్గపు పాలనను తరిమికొడదాం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజాసేవ కోసమే వచ్చామని, గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమం ఏమిటో చూపిస్తామని, రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని దానిని అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పార్లమెంటు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ, రూరల్‌ఎమ్మెల్యేలు పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు పేర్కొన్నారు.నెల్లూరు నగరంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పార్టీ కార్యాలయంలో నెల్లూరు టీడీపీ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పరిచయ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు విచ్చేశారు. ముందుగా రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూప్ అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అనేక మంది టీడీపీలో చేరారన్నారు. నిజంగా వారందరిని మనస్ఫూర్తిగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. అదే విధంగా రానున్న ఎన్నికల్లో సిటీ, రూరల్, ఎంపి టీడీపీ అభ్యర్థులకు భారీ మెజారిటీ వచ్చే విధంగా అందరం కషి చేస్తామని చెప్పారన్నారు. వైసీపీ అరాచకపాలనను అంతమొదించేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి పోటీ చేస్తున్నాయన్నారు. ఖచ్చితంగా అత్యధిక సీట్లు సాధించి ఈ కూటమి విజయఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరుసిటీ, రూరల్, ఎంపీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరం కష్టపని చేద్దామని పిలుపునిచ్చారు.

ఎస్‌ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్‌ఐగా భోజ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నెల్లూరు రూరల్ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన్ను బిట్రగుంట పోలీస్ స్టేషన్‌కు మార్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలంలోని పరిధిలో ప్రజలు శాంతియుతంగా మెలగాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, పోలీసులకు ప్రజలు సహకరించాలని తెలిపారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట

మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండ బిట్రగుంటలో బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త సంజయ్ రవి కొండా దాతృత్వంలో మండలంలోని మూడు పాఠశాలల్లో, కొండ బిట్రగుంట, పాత బిట్రగుంట ఎస్‌సి కాలనీ, కడనూతల ఎస్‌సి కాలనీ విద్యార్థులు వేసవి తాపం తట్టుకునేందుకు మజ్జిగ, చలివేంద్రాలను ఎంఇఒలు పి.ఎల్.నరసింహారావు, ఎం.జయమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారంతో 22 సంవత్సరాల నుండి పాఠశాలల్లో మజ్జిగ చలవేంద్రాలను నిర్వహిస్తున్న సరస్వతి నమస్థుభ్యం మండల కమిటీ చైర్మన్ ప్రసాదరావును అవినీతినిస్తున్నామని, దాత సంజయ్ రవి కొండను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.కనకారావు, ఎల్ఎఫ్ఎల్‌హెచ్ ఎం.ఆచారి, సహోపాధ్యాయిని డి.విజిత, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో ఉన్న 24 పంచాయతీల నుండి 100 కుటుంబాల వారు శుక్రవారం వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వరికుంటపాడు మండలంలో శు క్రవారం ఆత్మీయ సమావేశం టిడిపి మండల అధ్యక్షుడు చంద్రా మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరికుంటపాడు మండలంలోని 24 పంచాయతీల నుండి వైసిపి నాయకులు పంచాయతీకి సుమారు 50 నుండి 100 కుటుంబాల వారు కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ కాకర్ల సురేష్ టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. వైసిపిని వీడి టిడిపిలోకి రావడం చాలా ఆనందంగా ఉందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఆశీర్వదించండి అండగా ఉంటానన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాల్లో వరికుంటపాడు మండలంలో అత్యధిక మెజార్టీ సాధించాలని తెలిపారు. తన కోసం శ్రమించే వారిని అక్కున చేర్చుకుంటానన్నారు. తాను ఎంఎల్‌ఎ అయిన వెంటనే ఉదయగిరి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని తెలిపారు. తాగు, సాగు నీరుతో పాటు ఉపాధి ఉద్యోగం అవకాశాలు మెరుగుపరుస్తానన్నారు. ఉదయగిరికి శ్రీమంతులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, అందరికీ అండగా ఉంటానని తెలిపారు. అధికారం లేకుండానే నేనేంటో రుజువు చేసుకున్నానని అధికారం వచ్చిన వెంటనే సంక్షేమం అభివృద్ధే తన లక్ష్యమన్నారు. పార్టీ కోసం లాఠీ దెబ్బలు తిన్న వారికి అండగా ఉంటానన్నారు. వడ్డీతో సహా చెల్లిస్తానన్నారు. రాష్ట్రానికి పెద్ద దిక్కుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టిన నాడే వైసిపి పని అయిపోయిందని, ఆక్సిజన్‌పై ఉన్న వైసిపి పార్టీని త్వరలో ఓటర్లు ఇంటికి పంపిస్తారన్నారు. గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ 50వేల మెజార్టీ సాధించడమే లక్ష్యమని కాకర్ల తెలిపారు. అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా చేసిన జగన్‌ను ఇంటికి పంపి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. యువగళం పేరుతో రాష్ట్రాన్ని చుట్టి సమస్యలు తెలుసుకున్న యువ నాయకుడు నారా లోకేష్ సారథ్యంలో మనమందరం నడుద్దామని పిలుపునిచ్చారు. వైసిపి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, తనపై పరోక్షంగా విమర్శలు చేస్తున్నారని, నేనెక్కడికీ పోను ఇక్కడే ఉంటానని, ఇంతకాలం ఇక్కడే ఉండే ఏమి చేశావు, పేదవాడి తలుపు తట్టి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన సందర్భాలు ఉన్నాయా అంటూ, వ్యంగాస్త్రాలు సంధించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకుందామని హితవు పలికారు. ముందుగా భారీ ఎత్తున బాణాసంచాలు కాలుస్తూ పూల వర్షం కురిపిస్తూ వరికుంటపాడు టిడిపి శ్రేణులు స్వాగతం పలికారు. వేదికపై గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య, జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, కాకర్ల సునీల్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి పోక మహేష్, యూనిట్ ఇన్‌ఛార్జి నాదెండ్ల రాజా, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి కొండలరావు, మాజీ జెడ్‌పిటిసి భోగినేని శ్రీనివాసులు, జనసేన నాయకులు రసూల్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకర్ల సురేష్

వైద్యం చేస్తున్న డాక్టర్ జిహారిక

నాగులవరంలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం నాగలవరం పంచాయతీలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైసిపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కోవూరుపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి కె.జిహారిక శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీలోని ప్రజలు భారీసంఖ్యలో హాజరై వైద్యసేవలు పొందారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మల్లారెడ్డి మాట్లాడుతూ పేదలకోసం మెరుగైన వైద్యాన్ని అందించేందుకు జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ప్రభుత్వం అందజేస్తుందని, కార్పొరేట్ హాస్పటల్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్య అధికారులు ప్రజలకు వైద్యం అందిస్తుందని, ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా అన్ని రాష్ట్రాల సిఎంలు ముందుకు పోతున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామారావు, వైద్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు, వలంటీర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని చిరమన గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార పక్షోత్సవాలను అంగన్ వాడీలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.విజయలక్ష్మి అధ్వర్యంలో ఈ పౌష్టికార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు, గర్భిణులకు పౌష్టికాహారం అవసరమని ఆమె తెలిపారు. తల్లులకు పిల్లల గ్రోత్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎఎన్‌ఎం దేవమని, ఆశ ఎంఎస్ కె.సృజనశ్రీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.హేమమాలిని, బి.పద్మావతి, బి.కామేశ్వరీ, సబ్బరత్నమ్మ పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-కోవూరు

త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి కోవూరు మండలంలోని ప్రధాన గ్రామాల్లో కోవూరు సిఐ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిఆర్‌పిఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డిఎస్‌పి హేమలత, ఎస్‌ఐ రంగనాథ్ గౌడ్, తదితరులున్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం , మాగుంట లేఅవుట్‌లో శుక్రవారం జిల్లాకు సంబందించిన రాష్ట్ర జిల్లా మహిళా విభాగం సభ్యులతో ముఖ్యమైన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వైసిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి పోతుల సునీత పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఠంఛన్ గా సంక్షేమ పథకాలను అమలు చేసిన జగనన్న లాంటి నాయకుడే ఆంధ్రాకి అవసరమన్నారు.కార్య క్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి, అమత, మల్లినిర్మల, పద్మజ యాదవ్, మొబీన, లక్ష్మీ సునంద పాల్గొన్నారు.

మహిళలకు 'జగనన్న చేయూత'

ప్రజాశక్తి-కలువాయి

కలువాయిలోని ఉమామహేశ్వరీ కల్యాణ మండపంలో పొదుపు సంఘాల మహిళలకు జగనన్న చేయూత చెక్ ను పంపిణీ చేశారు.మండల జెడ్‌పిటిసి అనిల్, ఎంపీపీ లక్ష్మి దేవి, వైసీపీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జేసీ ఎస్ కన్వీనర్ మాదాసు పవన్‌లు అందజేశారు.ఈ సందర్భంగా వారు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ.... రాష్ట్రం కుల మతాలకు అతీతంగా సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించారాని చెప్పారు.